ప్రజాశక్తి

ఆదివారం 18 ఆగస్టు 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జనతా ఫౌండేషన్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్- సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు పాల్గొని విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో కొన్ని మొక్కలను వారు స్వయంగా నాటారు అనంతరం ఉపకులపతి విజయ భాస్కరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ హితమును దృష్టిలో పెట్టుకొని ఇక్కడ చదువుకునే విద్యార్థులకు,అధ్యాపకులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పే ప్రయత్నంలో భాగంగా 200 మొక్కలు నాటడానికి ముందుకు వచ్చిన సభ్యులందరినీ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్ విజయ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కార్మిక వర్గంపై పెట్టుబడిదారుల దాడులను

సంఘటితంగా తిప్పి కొట్టాలి

సిఐటియు ఆల్ ఇండియా అధ్యక్షురాలు హేమలత - కేరళ బాధితులకు సిఐటియు సాయం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ పాలన విధానాల వల్ల పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని, దాని నుంచి బయటపడేందుకు, లాభాలను ఆర్జించేందుకు, ఆదాయాలు పెంచుకునేందుకు పెట్టుబడిదారి వ్యవస్థలు కార్మిక, శ్రమ జీవులపై దాడులకు పాల్పడుతున్నాయని సిఐటియు ఆల్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ కె. హేమలత అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మూడు రోజుల పాటు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయి. రెండో రోజు సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిఐటియు ఆల్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ కె. హేమలత మాట్లాడుతూ కలకత్తాలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు సిఐటియు ఆల్ ఇండియా కౌన్సిల్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ సమావేశాల్లో 17వ మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను , సూచించిన దిశ, నిర్దేశాలను ఏమేరకు తాము అమలు చేశామో సమీక్షించుకున్నామన్నారు. 18వ మహాసభలు నిర్వహించుకునే సమయానికి తాము తీసుకున్న కర్తవ్యాలను పూర్తి చేయగలిగామా అనే పద్ధతిలో ముందుకు పయనించాలని తీర్మానించుకున్నట్లు తెలిపారు. దానికి అనుగుణంగా రాష్ట్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ఈ కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులకు తెలియజేసామన్నారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో నెలకొంటున్న పరిస్థితులపై వివరంగా చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామన్నారు. . దేశం, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు.సిఐటియు చేసే కార్యక్రమాలు అన్ని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. సిఐటియు వేదిక నుంచే కాకుండా అన్ని కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు , రైతు సంఘాలను ,జాయింట్ ట్రేడ్ యూనియన్లను కలుపుకోవాలన్నారు. సిఐటియు బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభోత్సవానికి ముందు ఇటీవల మృతి చెందిన సిఐటియు, వామపక్ష పార్టీల నాయకులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సంతాప తీర్మానాన్ని ముజిఫర్ అహ్మద్ ప్రవేశపెట్టారు.ఇటీవల మృతి చెందిన వామపక్ష పార్టీ నాయకుడు, బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన బుద్ధదేవ్ బట్టాచార్యులు, కేరళ వాయనాడ్ మృతులకు ఇతర నేతలకు సంతాపం ప్రకటించారు.. కౌన్సిల్ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పాల్గొని ప్రసంగించారు. కేరళ వరదల్లో తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకోడానికి సిఐటియు రాష్ట్ర కమిటీ ఆర్థిక సహాయంగా రూ.5 లక్షల చెక్కును ఆల్ ఇండియా సిఐటియు అధ్యక్షురాలు హేమలతకు అందజేశారు. విశాఖపట్టణం సిఐటియు నుంచి 2 లక్షల 50 వేలు, కడప జిల్లా సిఐటియు శాఖ నుంచి 30 వేలు, పశ్చిమ గోదావరి సిఐటియు శాఖ రూ.48 వేలు, శ్రీకాకుళం జిల్లా నుండి రూ.20వేల చెక్కును ఆల్ ఇండియా సిఐటియు నాయకులు అందజేశారు.

మాట్లాడుతున్న సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కె హేమలత

మాట్లాడుతున్న జెవివి నాయకులు

జనవిజ్ఞాన వేదిక

నగర 17వ వార్షిక మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు

డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక నగర 17వ వార్షిక మహాసభ నిర్వహించారు.ఈ మహాసభ ప్రారంభోత్సవానికి ముందు ఇటీవల మరణించిన పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యకు సంతాప తీర్మానం జెవివి నాయకులు కష్ణం రాజు, మోహన్ రావు ప్రవేశపెట్టారు. అదే విధంగా కలకత్తా మెడికల్ కళాశాలలో అత్యాచారం, హత్యకు గురైన వైద్య విద్యార్థికి, కేరళ వయనాడ్ జిల్లా ప్రకతి వైపరీత్యం వల్ల కొండచరియలు విరిగిన ఘటనల్లో మృతిచెందినవారికి, ర్యాగింగ్ మూలంగా బైలనవారికి సభ సంతాపం తెలిపింది. నగర కార్యదర్శి డాక్టర్ శ్రీనునాయక్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. గత కార్యక్రమాల సమీక్ష చేసి భవిష్యత్తు కార్యక్రమాన్ని వివరించారు. ఆర్థిక నివేదికను యం.వి. మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారు. చర్చావేదిక లో జెవివి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాలేషా సాహేబ్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రఫి, జిల్లా నాయకులు యం.వి చలపతి, సమతా విజయమ్మ, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి హరిబాబు ఉదయ్ భాస్కర్, కష్ణారెడ్డి మాట్లాడారు. కళాకారులు పార్వతీశం, సుబ్రహ్మణ్యం గేయాలు ఆలపించారు.

గ్రామీణ స్వరాజ్యం రావాలి

స్వర్ణభారత్ 23 వార్షికోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్‌ఖడ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :గ్రామీణ స్వరాజ్య స్థాపన దిశగా అందరూ పనిచేయాలని, స్వర్ణభారత్ ట్రస్ట్ యువతీ, యువకుల్లోని నైపుణ్యం వెలికి తీసి, జీవన భృతి కల్పిస్తోందని ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్‌ఖడ్ అన్నారు. శనివారం వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంటకు వచ్చారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉప రాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి వెంకటాచలంలోని అక్షర విద్యాలయంలో పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యానాయుడు పాదాలకు ఉప రాష్ట్రపతి నమస్కరించారు. స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా అక్షర విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడి విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు తిలకించి వారిని అభినందించారు. అనంతరం అక్షర విద్యాలయం ఆవరణలోని సోమా నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడి శిక్షణార్థులతో ముచ్చటించి, నైపుణ్య కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్వర్ణభారత్ ట్రస్ట్ కు విచ్చేసిన ఆయన ట్రస్ట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన అడ్మిన్ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం ట్రస్ట్ ఆవరణలో మొక్కను నాటారు. స్వర్ణభారత్ ట్రస్ట్ భగవాన్ మహావీర్ వికలాంగ సహాయ సమితి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న జైపూర్ ఫుట్ ఉచిత శిబిరాన్ని సందర్శించి కొందరికి కృత్రిమ అవయవాలను అందజేశారు. అనంతరం ట్రస్ట్ ఆవరణలో ఉన్న దంత వైద్యశాల, సాధారణ వైద్యశాలలను సందర్శించి వారి కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడుతూ వెంకయ్యానాయుడు ఆలోచనలు మహోన్నతమైనవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ ను అభినందించిన ఆయన, ప్రభుత్వ సహకారం లేకుండా 23 ఏళ్ల పాటు ట్రస్ట్ ను ఓ మహాయజ్ఞంలా నిర్వహించారన్నారు. దానికి ఎంతో నిబద్ధత కావాలని కొనియాడారు.

మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవం అందరి పండుగ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల నజీర్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు బీదా మస్తాన్ రావు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ మరియు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, ట్రస్టీలు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్‌ఖడ్

పుస్తక ఆవిష్కరణ చేస్తున్న ఉప రాష్ట్రపతి

తనిఖీ చేస్తున్న సిడిపిఒ

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని చేవూరులో ఉన్న మూడు అంగన్‌వాడీ కేంద్రాలను శిశు సంక్షేమ శాఖ పీడీ సంజన ఉలవపాడు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ అరుణ, సూపర్‌వైజర్ కామేశ్వరి శనివారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. పి వన్ బి టు పుస్తకాల్లోని సమాచారం గురించి పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యాప్‌ల ద్వారా సమాచారం నమోదు చేసి ఎప్పటికప్పుడు పంపించాలని పీడీ కార్యకర్తలకు సూచించారు. యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని పర్యవేక్షణ అధికారులకు సూచించారు.

'మాలకొండ'లో యాత్రికుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

అయ్యావారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండలో వెలసిన మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ1829025 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వలేటివారిపాలెంకు చెందిన వలేటి నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు దేవస్థానంలో జరుగు అన్నదానం కోసం రూ. 3,60,000 విరాళంగా అందజేశారు.

చిలకల దొరువు

యథేచ్ఛగా చిలకదొరువు మట్టి తరలింపు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

చెరువులు, దొరువులు, రోడ్డు పోరంబోకు, ప్రభుత్వ పోరంబోకు భూములలో మట్టిని దర్జాగా అమ్మేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో మట్టి తరలిం పులపై నానాయాగీ చేసిన తెలుగు తమ్ముళ్లు టీడీపీ అ ధికారంలోకి వచ్చిన తర్వాత బరితెగిస్తుండడం. వివరా ల్లోకి వెళితే...తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు గ్రామంలోని పంచాయతీకి చెందిన చిలక దొరు వు నుంచి నాలుగు రోజుల నుంచి కొందరు టీడీపీ నాయకులు యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. చిలక దొరువు మట్టిని ప్రయివేట్ లేఅవుట్లు, ఇళ్ల నిర్మాణాలకు ద ర్జాగా అమ్మేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ మట్టికి రూ. వెయ్యి నుంచి 15 వందల వరకు వసూలు చేస్తున్నారు. ఈ దొ రువును డంపింగ్ యార్డుగా పంచాయతీ శాఖ ఉపయో గిస్తూ వస్తోంది. ఎటువంటి అనుమతులు లే కుండా మట్టి అక్రమ దందా సాగుతున్నప్పటికీ ?చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ శాఖ అధికారులు ప్రేక్షక పా త్ర పోషిస్తుండడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి దందాకు పాల్పడుతున్న తెలుగు త మ్ముళ్లకు రాజకీయ అండదండలు మెండుగా ఉన్నా యన్న ప్రచారం సాగుతుండడం గమనార్హం. మట్టి అక్ర మ తరలింపుతో పంచాయతీ ఆదాయానికి గండి ప డుతోంది. సంబంధిత శాఖ అధికారులకు గానీ, పంచాయతీ పాలకులకు గానీ చీమ కుట్టిన చందంగా కూడా చలనం లేకపోవడం విడ్డూరం. మట్టి తరలిస్తుండడంతో దొరువులో ఏర్పడిన భారీ గుంతల్లోకి వర్షపు నీరు చేరనుంది. దాంతో చిలక దొరువుకు ఆనుకొని ఉన్న గిరిజన చిన్నారుల ప్రాణాలకు ప్ర మాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అక్రమ మట్టి తర లింపులకు అడ్డుకట్ట వేసి, అక్రమార్కులపై చర్యలు తీసు కోవాలని సౌత్ ఆములూరు పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పలుచోట్ల వైద్యుల నిరసనలు

కందుకూరులో..

నెల్లూరు జిజిహెచ్‌లో..

ప్రజాశక్తి-నెల్లూరు : కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన పాశవిక అత్యాచారం, హత్యను నిరసిస్తూ నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు చేస్తున్న నిరసన చేపట్టారు. శనివారం జరిగిన ఈ నిరసనలో వైద్యులు మాట్లాడుతూ కోల్‌కత్తాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ట్రైనీ డాక్టర్‌ను అత్యంత పాసవికంగా అత్యాచారం చేసి హత్య చేయటం దారుణమన్నారు. రాత్రింబవళ్లు ప్రజలకు వైద్య సేవలు అందించే వైద్యులపై ఇలాంటి ఘటనలు జరగటం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విచారణ జరిపి నిందితులందరినీ గుర్తించి వారికి శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు.

జూనియర్ డాక్టర్లు భారీ స్థాయిలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు ఎపి హంస జిల్లా నాయకత్వం జిజిహెచ్, పిపి యూనిట్ డాక్టర్లు వైద్య సిబ్బంది తో ర్యాలీగా వెళ్లి మద్దతు సంఘీభావాన్ని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు సంఘీభావం తెలిపారు. జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా మాట్లాడారు. వైద్యురాలిపై అమానుష సంఘటనకు వ్యతిరేకంగా సంగం బస్టాండ్ సెంటర్‌లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) ఆర్.ఎం.పిలు ఖండించారు. బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించారు. కలకత్తా ట్రైనీ డాక్టర్ పై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చిన సమ్మెకు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఓపీ సేవలను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ అధినేత , చైర్మన్ డాక్టర్ అనిల్ కష్ణ మాట్లాడారు. " ఇలాంటి అమానవీయమైన సంఘటనతో దేశం విస్తుపోయిందన్నారు. అత్యంత హేయమైన ఈ ఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి, మెడికవర్ హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.యేశ్వత్ రెడ్డి మట్లాడార. నారాయణ హాస్పిటల్ వైద్యులు ర్యాలీ నిర్వహించారు డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు అరుణ్ కాంత్ మాట్లాడారు. ట్రైనీ డాక్టర్‌ను అత్యంత పైశాచికంగా అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. ఆ ఘటనపై నిరసన తెలిపేందుకు వచ్చిన వైద్యులపై దుండగులుతో దాడి చేయించడం హేయమన్నారు. న్యూరాలజి విభాగాధిపతి డాక్టరు ఎన్.ఎస్ సంపత్ కుమార్, నెఫ్రాలజి విభాగాధిపతి డాక్టరు కొల్లా ప్రవీణకుమార్, కార్డియాలజిస్ట్ డాక్టరు కె. తిలక్ కుమార్ రెడి, .యూరాలజిస్ట్ డాక్టరు లక్ష్మీరమేష్ మాట్లాడారు. అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డావ సతీష్ డావ మంజుప్రభ, నారాయణ హాస్పిటల్ వైద్యులు, డాక్టరు వి.వి. శేషమ్మ, డాక్టరు అనూష, డాక్టరు టి. సునంద, డాక్టరు ఎస్. రాఘవేంద్ర ఉన్నారు. నగరంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వి ఆర్ సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు వెయ్యి మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పిడియస్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె షారుఖ్, ఏ ఎస్ ఎఫ్ ఐ నాయకులు. శివ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పిడిఎస్‌యునగర అధ్యక్షులు ఎల్ ఆశీర్. నవీను. ఖాదర్ మస్తాన్ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలంటూ ఐద్వా నగర కమిటీ , డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల వైద్యులు, సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం సెంటర్ నుంచి గాంధీబొమ్మ, పొగతోట ప్రాంతాల మీదుగా డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌భీ మాట్లాడారు. కోల్‌కత్తాలో ట్రైనీ వైద్యురాలిపై జరిగిన ఘటన పాశవిక చర్య అన్నారు. ఈ ఘోర సంఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ ఆత్మహత్యగా చిత్రీకరించి తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం అందజేయడం హేయమన్నారు. ఈ ఘటనను రాజకీయం చేయకుండా, నిందితులకు కఠిన శిక్షలు పడేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఐద్వా సంఘం నగర కార్యదర్శి కత్తి పద్మా మాట్లాడుతూ దేశంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. మహిళలకు ధైర్యం కల్పించేవిధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టరు కె. శ్రీనునాయక్ మాట్లాడుతూ ఈ ఘటన చోటుచేసుకోవడం చాలా హేయమన్నారు. మహిళలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టరు రామచంద్రారెడ్డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్యామల మాట్లాడుతూ మహిళలపై ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠినంగా శిక్షించే విధంగా చట్టాలను రూపొందిం చాలన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఐద్వా సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

కోల్‌కత్తాలో ప్రభుత్వ ఆసుపత్రి లో జూనియర్ వైద్యురాలిపై సామూహిక అత్యా చారానికి పాల్పడి హత్య చేసిన నేరస్థులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మల్లయ్య గుంట ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు రాజేశ్వరమ్మ ఇంద్రజ, కోమలి, కుమారి, తిరుపతమ్మ, అంజమ్మ, వాణి, బుజ్జమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

కందుకూరు :కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం, ఆ పై హత్య చేయడాన్ని ఖండిస్తూ కందుకూరు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

తోటపల్లిగూడూరు :కోల్‌కత్తాలోని అర్జే మెడికల్ కాలేజీ మహిళా ట్రైనీ డాక్టర్ దారుణ హత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ మండలంలోని వరి గొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శ నివారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపింది. ఇంత ఘోరానికి ఒ డి కట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. బాధితురాలికి, అంతేకా కుండా ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఇటువంటి అమానుష్య ఘటనలు పున రావృ తం కాకుండా వైద్య నిపుణులకు, ముఖ్యంగా మహిళల కు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు ఇలాగే కొనసాగితే సురక్షితమైన వాతావరణంలో పనిచేయడం కష్ట మవుతుందని తెలి పారు. విధి నిర్వహణలో అలసిపో యి విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిన వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమైన చర్య అ ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకి డ్యూటీ అయిన వెం టనే డాక్ రూమ్ సదుపాయం ఉంటే ఇలాంటి ఘటన జరిగి ఉండేది కాదన్నారు. సరైన భద్రత ప్రమాణాలు లేకపోవడం వలన ఇలాంటి ఘటన జరిగిందని, డ్యూటీలో ఉన్న వైద్యురాలుకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, బాధి తురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చే శారు. లేకపోతే ఆందోళ నను ఉదతం చేస్తామని హెచ్చరించారు.

మల్లయ్య గుంటలో..

ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం, వీడ్కోలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు విచ్చేసిన గౌరవ భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ దంపతులకు నెల్లూరు పోలీస్ కవాతు మైదానంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు ఘన స్వాగతం పలికారు. శనివారం ఉదయం 10:36 నిముషాలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నెల్లూరు పోలీస్ కవాతు మైదానంనకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పి కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, ఆర్‌డిఒ శీనా నాయక్‌లు ఉన్నారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి మధ్యాహ్నం 1:35 కు పోలీస్ కవాతు మైదానం నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయంకు వెళ్లారు. మంత్రులు, అధికారులు ఉప రాష్ట్రపతి ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ లో ఉప రాష్ట్రపతి తో కలసి వెళ్లారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్‌పి కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆర్‌డిఒలు శీనునాయక్, మలోల ఉన్నారు.

విద్యార్థులకు భోజనాలు

ప్రజాశక్తి-కందుకూరు :

పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో శనివారం వాసవి క్లబ్ జోనల్ ఛైర్మన్ కోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకుని వారి సహకారంతో పట్టణంలో కోవూరు రోడ్డు లోని జనార్ధన కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం పంపిణీ చేశారు. సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. రామలక్ష్మమ్మ మాట్లాడారు. కందుకూరు వాసవిక్లబ్స్ వారు వారి సభ్యుల సహకారముతో మా స్కూల్ కు ఎన్నోసార్లు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు. వాసవి క్లబ్ లెజెండ్స్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ళ క్రష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, ఆర్.సి.ఎ. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, గుర్రం అల్లూరయ్య, కోట నరసింహం, చీదెళ్ల సోమశేఖర్, చీదెళ్ల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

జంగంరెడ్డిపల్లిలో నిలిచిన పిఎంసి ఎన్నిక

ప్రజాశక్తి -వరికుంటపాడు

మండలంలో వారం రోజులు క్రితం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరగ్గా 3 పాఠశాలలో సరైన కోరం లేక నిలిపివేశారు. ఆపోయిన పాఠశాలలకు శనివారం ఎన్నికలు జరిపారు. జంగంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కోరం లేక నిలిపోయిగా తూర్పు బోయమడుగుల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చైర్మన్‌గా మలికి భాగ్యలక్ష్మి, వైస్‌చైర్మన్‌గా గొల్లపల్లి భాగ్యలక్ష్మి, మహ్మదాపురం ప్రాథమిక పాఠశాలలో చైర్మన్‌గా కోటేశ్వరావు, వైస్‌చైర్మన్ చల్లకోలును సుబ్బులక్ష్మమ్మలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎంఇఒ షాహుద్దీన్ తెలిపారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 720పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 628పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 78పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎస్ఎస్ 18ఎస్ బి 47 సిఆర్ 13 ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 14పొగాకు బేళ్లను తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.358 కాగా కనిష్ఠ ధర రూ.204, సగటు ధర రూ.297.63నమోదు కాగా, వేలంలో 14మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ విజయ్‌ప్రదీప్

లే అవుట్‌లో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని బి.చిరువెళ్ల గ్రామ పంచాయతీలోని హౌసింగ్ లేఅవుట్‌ను ఎంపిడిఒ పి.విజయ్ ప్రదీప్, హౌసింగ్ ఎఇ బి.శరత్ సందర్శించారు. 58 మంది లబ్ధిదారులు ఉన్న ఈ లేఅవుట్‌లో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాల్సిందిగా లబ్ధిదారులకు సూచించారు. స్టేజ్ కన్వర్షన్ పూర్తయిన వెంటనే బిల్లులు మంజూరుకు పంపించి సహకరిస్తామని అధికారులు లబ్ధిదారులకు తెలిపారు. వారివెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఓ మారుతీదేవి

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-సంగం

సంగం ఆంజనేయ స్వామి గుడి సెంటర్‌లో శనివారం వ్యవసాయ శాఖ వనరుల కేంద్రం ఎడిఎ మారుతీదేవి రైతులతో సమావేశం నిర్వహించారు. వాతావరణ మార్పుల పంటలపై ప్రభావంపై రైతులకు పలు సూచనలు చేశారు. యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలకు తగిన మోతాదులో ఎరువులు వాడాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచన మేరకు రైతులు ఎరువులు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీహరి, శైలజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ గోవిందయ్య

స్కూల్ కాంప్లెక్స్‌లో ఎంఇఒ సందర్శన

ప్రజాశక్తి-కావలి

కావలి మండల విద్యాశాఖ అధికారి బి గోవిందయ్య పర్యవేక్షణలో మున్సిపల్ పురపాలక ఉన్నత పాఠశాల, 8వ వార్డులో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌ను శనివారం సందర్శించారు. పిల్లలు చెడు అలవాట్లు నుండి ఎలా దూరం అవ్వాలి. వారు వాటికి బానిసలు కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. అనే చర్చనీయాంశంగా మీటింగ్‌కు హాజరైన టీచర్లకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.

కంపచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని మిక్స్‌డ్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లకొమ్మలు రోడ్డుపైకి వచ్చిరాత్రి సమయంలో కాలనీ వాసులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొనేవారని, కూటమి నాయకులు శ్రీనివాసులు నాయుడు, మాలపాటి వెంకటేశ్వర నాయుడు,ముప్పాళ్ళ వెంకట్ చౌదరి తవ సొంత నిధులు వెచ్చించి శనివారం జెసిబి సహాయంతో తొలగించారు. కాలనీవాసుల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కందిమడుగుల ప్రసాద్, నరేష్, తిరుపతి, జనసేన నాయకులు చిన్నా, పాల్గొన్నారు.

సమావేశానికి హాజరుకావాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశాలకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాన్నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ముందుగా సమావేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ బాలకేశవులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రైనీ డాక్టర్ హత్యాచార నిందితులను శిక్షించాలి

పలుచోట్ల నిరసనలు, కొవ్వొత్తులతో ర్యాలీలు

కావలిలో...

ప్రజాశక్తి-కావలి

కోల్‌కత్తాలోని ఆర్‌జికర్ హాస్పిటల్‌లో డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌ను అత్యంత ఘోరంగా గ్యాంగ్‌రేప్ చేసి హత్య చేసిన దారుణానికి నిరసనగా శనివారం కావలి ఏరియా వైద్యసిబ్బంది చేసిన ర్యాలీలో కావలి ఉమెన్స్ ఫోర్స్ పాల్గొని నిరసన గళం విప్పింది. కావలి ఏరియా హాస్పిటల్ నుండి 'ఆర్ డి ఒ' ఆఫీసు వరకు పెద్దఎత్తున వైద్యులు, నర్సులు ఇతర సిబ్బందితోపాటు, కావలి ఉమెన్ ఫోర్స్, నుండి సి.శారద, టి.సుజాత, ఫాతిమా, నూర్జహాన్, లక్ష్మి, ధనలక్ష్మి నాగమణి, టి.విద్యావతి, పార్వతీశంకర్, లావణ్య, తదితరులు పాల్గొని నిరసించారు. ఈ ర్యాలీలో స్వచ్ఛంద సంస్థలు, పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు. ఊయలలో నిద్రించే చిన్నారి నుండి, కాటికి కాళ్లుచాచిన ముసలవ్వల దాకా ఈ సమాజంలో మానప్రాణాలకు భద్రత లేక భయాందోళనలతో బతకాల్సి వస్తుందన్నారు.జరుగుతున్న ఘటనలను ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకుని ఫాస్ట్‌టాగ్ కోర్టుల ద్వారా త్వరితగతిలో విచారణ, కఠిన శిక్షలు విధించేందుకు శ్రద్ధాసక్తులు చూపకపోవడం గర్హనీయ మన్నారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ట్రైనీ డాక్టర్‌పై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్య సిబ్బందితో కలసి ఆర్‌డిఒ ఆఫీసులో మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కోల్‌కతాలో ఆర్.జి.కర్ ప్రభుత్వ కళాశాల హాస్పిటల్లో ఆగస్టు 9వ తేదీ రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం కోసం డిమాండ్ చేస్తూ, కావలి ఐఎంఎ శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్లు విధులను బహిష్కరించారు. స్థానిక ఏరియా ఆసుపత్రి ఎదుట నిరసన కార్యక్రమం, సభ నిర్వహించారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి, నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని కావలి ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ 'కె.సుబ్బారావు, సెక్రటరీ పి.గోపి, కోశాధికారి శివప్రసాద్, డాక్టర్లు బెజవాడ రవికుమార్, నళిని పద్మ, వి వి సుబ్బారావు తెలిపారు. హాస్పిటల్లో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎపిలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన తర్వాత ప్రభుత్వాలు తీసుకునే చర్యలను బట్టి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. తమ డిమాండ్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని, అవసరమైతే మరింత తీవ్రతరం చేస్తామని, వృత్తి నిర్వహణలో రక్షణ కల్పించమని అడుగుతున్న తమ న్యాయమైన డిమాండ్లకు ప్రజలు, ప్రజా సంఘాలు, అన్న రాజకీయ పక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు.

జెవివి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

కోల్‌కత్తాలోని ఆర్.జి.కర్. ప్రభుత్వ వైద్య కళాశాలలో డ్యూటీలో ఉన్న వైద్యురాలిపైన జరిగిన సామూహిక అత్యాచారం, పాశవిక దారుణ హత్యాకాండకు వ్యతిరేకంగా కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ కేసులో బాధితురాలి ఆత్మకు శాంతి కలగాలని, ఆమె కుటుంబ సభ్యులకు సత్వర న్యాయం కోసం, నిందితులకు కఠినశిక్ష విధించాలని, భవిష్యత్తులో ఇటువంటి దురాగతాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలలో సమూల మార్పులు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. దానికి సంఘీభావంగా స్థానిక లైఫ్ కేర్ హాస్పిటల్ నుండి ప్రభుత్వ వైద్యశాల మీదుగా బిపిఎస్ సెంటర్ వరకు ఈ క్యాండిల్ ర్యాలీకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు, ఐఎంఎ డాక్టర్లు, వైద్య సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కావలిలోని మానవతా మూర్తులు, సంఘం సేవకులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేశారు.

ప్రజాశక్తి-కావలి : పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా విధులను బహిష్కరించిన కావలి వైద్యుల నిరసనకు కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. శనివారం ఏరియా ఆసుపత్రి ఎదుట వైద్యుల నిరసన శిభిరం వద్దకు వచ్చి, డాక్టర్ హత్యాచారంపై నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-కావలి : పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య సంఘటనకు తమ విధులు బహిష్కరించి, వీధుల్లో నిరసన చేస్తున్న ఐఎంఎ డాక్టర్ల నిరసనకు కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడారు.

ప్రజాశక్తి-కోవూరు : కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, ఆపై హత్య ఘటనను నిరసిస్తూ కోవూరు కమ్యూనిటీ హెల్త్ కేంద్రం ప్రభుత్వ వైద్యులు శనివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహశీల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. డాక్టర్‌లకు సంఘీభావంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కలిసి సామూహికంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డాక్టర్ జనరల్ సర్జన్ వెంకటా చలపతి గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ గంగాధర్, సల్లా ఉద్దీన్, మమత, వంశీ, భారతి మనోజ్ఞ, కృష్ణ, వరుణ్, టీడీపీ నేతలు మల్లారెడ్డి, జన సేన నేతలు, డాక్టర్లు చేపట్టిన నిరసనకు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యులకు ముఖ్యంగా మహిళ వైద్యులు సిబ్బందిపై రక్షణకు కఠిన శిక్షలు విధించే సెక్షన్‌లు తీసుకువచ్చి రక్షణ కల్పించాలని ప్రభుత్వ ఆరోగ్య డిడిఒ అనూష, వైద్యులు శివరాం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పట్టణంలో వైద్యశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సేవలు అత్యవసర సేవలను మాత్రమే నిర్వహిస్తూ వైద్య సేవలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశామన్నారు. కోల్‌కత్తా మెడికో డాక్టర్ హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఇలాంటివి మళ్లీ పునావృత్తం కాకుండా చూడాలన్నారు. అనంతరం వియ్ వాంట్ జస్టిస్' అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : కలకత్తా మహిళా జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అనంత సాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శ్రావణి డిమాండ్ చేశారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, శ్రావణి, ఆరోగ్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి విధులు బహిష్కరించారు. దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, సాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోవూరుపల్లి ప్రభుత్వ వైద్య అధికారి పి.జిహారిక పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచార ఘటనకు నిరసిస్తూ బోగోలు మండలం కోవూరుపల్లి ప్రభుత్వ వైద్యశాలలో శనివారం వైద్యశాల సిబ్బంది నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శనివారం వైద్యులు, సిబ్బంది విధులను బహిష్కరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. కోల్‌కత్తాలోని ఆర్‌జికర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి చేసి హత్యకు పాల్పడిన ఘటనపై తీవ్రంగా నిరసన తెలియపరుస్తూ హాస్పిటల్‌లోని వైద్యులు, ఇతర సిబ్బంది తమ విధులను బహిష్కరించి వైద్యశాల ప్రధాన గేటు వద్ద నినాదాలు చేస్తూ తమ నిరసన తెలియబరిచారు. వైద్యురాలిని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆర్ఎంఒ డాక్టర్ ఉషా సుందరి, డాక్టర్ కిరణ్, బాలాజీ, స్టాఫ్ నర్స్‌లు మస్తాన్ బి, ధనకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : పశ్చిమ బెంగాల్లో డాక్టర్‌పై జరిగిన అమానుష సంఘటనను నిరసిస్తూ సంగంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు, మెడికల్ షాప్స్ నిర్వాహకులు నిరసన చేపట్టారు. బస్టాండ్ సెంటర్ నుండి పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌పై జరిగిన హత్యాచార సంఘటనను వారు తీవ్రంగా ఖండించారు. డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పి.ఎం.పి. ఆత్మకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్‌రావు, డాక్టర్ వెంకట రమణయ్య, ఫిజియోథెరపిస్ట్ రెహమాన్, మెడికల్ షాప్స్ యాజమాన్యం వడ్డీ రాము, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆర్థికసాయం అందజేస్తున్న డాక్టర్ ప్రణీత్

స్థానిక 13వ వార్డు మున్సిపల్ బస్టాండ్ సమీపం లోని తిప్పమీద నివాసం ఉంటున్న ఒంగోలు ఏసోబుకు ఆరోగ్యం పరిస్థితులు బాగా లేవని, వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అదే వీధికి చెందిన ఆత్మకూరు నరేష్ డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్‌విపి వైద్యశాల అధినేత డాక్టర్ ప్రణీత్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన డాక్టర్ ప్రణీత్ ఏసోబు నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే తమ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని ఏసోబుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసోబు కుటుంబానికి ఒక నెల సరుకులతో పాటు నగదు సహాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ప్రణీత్‌కు ఏసోబు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మెంటా వెంకట సందీప్ కుమార్, డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, రహీం, చోటు, నరేష్ తదితరులున్నారు.

పోషకాహారం పునరావస కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని డిఎస్ఆర్ ప్రభుత్వ వైద్యశాలలోని శిథిలావస్థలో ఉన్న పోషకాహార పునరావస కేంద్రాన్ని శ్రీసిటీలోని టిహెచ్‌కె కంపెనీ వారు తమ సిఎస్ఆర్ నిధులతో పున:నిర్మాణం చేపట్టారు. శ్రీ సిటీలోని టిహెచ్‌కె కంపెనీ ద్వారా నిర్మాణం చేపట్టేలా, సహకారం అందించిన శ్రీసిటీ ఎమ్‌డి డాక్టర్ రవిసన్నారెడ్డికి ఆస్పత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

చేపల వేటగాళ్లపై కేసు నమోదు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల జలాశయంలో శుక్రవారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న చేపల వేటగాళ్లపై సోమశిల ఎస్ఐ సుబ్బారావు దాడులు చేశారు. అక్రమ చేపల వేట చేస్తున్న చొక్కా వీరబాబును అదుపులోకి తీసుకొని విచారించగా తమ యజమాని గోసాల సుబ్బారావు అలియాజ్ ఎర్ర సుబ్బారావు పేరు చెప్పారని ఎస్ఐ తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పొగాకు నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీని మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహించారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో నినాదాలు చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. విద్యార్థులు యువత వీటికి బానిసలు కాకుండా దూరంగా ఉండాలన్నారు. సమసమాజ స్థాపనకు విద్యార్థులు యువత ముఖ్యమని వాటి వాడకంతో కలుగు నష్టాలను ప్రయాణికులకు స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్, డాక్టర్ హీనా, ప్రొఫెసర్ డాక్టర్ పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో ఆగస్టు 8వ తేదీన వివిధ కారణాల వల్ల రేవూరు బిసి ప్రాథమిక పాఠశాల, దేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు వాయిదా పడ్డాయి. శనివారం పాతదేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, రేవూరు బిసి ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒ-1 జానకిరామ్ పేర్కొన్నారు. రేవూరు ప్రాథమిక పాఠశాల చైర్మన్ కంబగిరి మౌనిక, వైస్ చైర్మన్ రేణంగి వెంకటస్వామి ఎంపిక ఏకగ్రీవమైంది. పాతదేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు పోటీ జరగగా చైర్మన్‌గా బొజ్జ లత, వైస్ చైర్మన్‌గా పటాన్ రెహానా బేగం ఎన్నికయ్యారు. రేవూరు ప్రాథమిక పాఠశాల ఎన్నికల పరిశీలకులుగా వెంకటసుబ్బయ్య స్కూల్ అసిస్టెంట్, ఎఎస్‌పేట, పాత దేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఎన్నికల పరిశీలనగా పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ అనంతసాగరం ఉన్నత పాఠశాల వ్యవహరించారు.

ఘనంగా గంగమ్మ తిరునాళ్లు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం చెన్నారాయునిపాలెంలో జరిగిన గంగమ్మ తిరునాళ్ల కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి సుధీర్, తెలుగు యువత నాయకులు ఆది, స్థానిక నాయకులు వెంకారెడ్డి, కుర్ర కొండయ్య, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి -వరికుంటపాడు

మండలంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించడంతో పిడుగుపాటుకు గురై కుమ్మిత కోటయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల మేరకు.. మండల పరిధిలోని జికొత్తపల్లిలో పిడుగుపాటుతో కూడిసిన వర్షానికి ప్రమాదం చోటు చేసుకున్నది. గ్రామ సమీపంలో వరి నాటుతుండగా పిడుగు పడి కుమ్మిత కోటయ్య (47) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు ఒక కూతురు, కొడుకు భార్య ఉన్నారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు బోరును విలిపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వృద్ధాశ్రమంలో లగడపాటి సందర్శన

ప్రజాశక్తి-సంగం

మండలం అమరపు నాయుడు కండ్రికలో ఉన్న ల్యాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా లగడపాటి రాజగోపాల్‌ను స్థానికులు సన్మానించారు. తన తల్లి లగడపాటి రామలక్ష్మమ్మతో కలిసి లగడపాటి రాజగోపాల్ వృద్ధాశ్రమం అంతా తిరిగి పరిశీలించారు. తన తల్లి, కుమారుడుతో కలిసి ఫొటో తీసుకున్నారు. కాసేపు వృద్ధాశ్రమంలో సరదాగా గడిపారు. వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ కార్యక్రమానికి వెళుతూ ల్యాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఉన్న తనతల్లి లగడపాటి రామలక్ష్మమ్మ కలిసి కాసేపు సేద తీరి అనంతరం అక్కడి నుండి వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్‌కు బయల్దేరి వెళ్లారు.

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం

జిల్లా ఉత్తమ ఎంఇఒ-1 ఎంవి జానకి రామ్ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించు కొని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా విశిష్ట పురస్కారం అందుకున్నారు. శనివారం శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ జానకిరామ్‌కు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

హత్యాచార ఘటనపై వెల్లువెత్తిన నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-నెల్లూరు

కలకత్తాలోని ఆర్‌జికర్ ప్రభుత్వ వైద్యశాలలోని ట్రైనీ డాక్టర్‌పై జరిగిన పాశవిక హత్యాచారాన్ని ముక్తకంఠంతో ఖండిస్తూ నగరంలో నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా సంఘాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ వైద్యుల సంఘం, వైద్య విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు ఇలా ఒక్కరేంటి ప్రతి ఒక్కరూ ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలంటూ రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. అదే సమయంలో మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని ప్రకటించారు. ఈ ఘటనపై స్పందించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్య సేవలను స్థంభింపచేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నగరంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించడమే కాకుండా నర్తకీ సెంటర్‌లో బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించారు. శని, ఆదివారాలు రెండు రోజుల పాటు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ కౌన్సిల్ సమావేశాలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు సిఐటియు జిల్లా కమిటీ పక్కా ప్రణాళిక రచన చేసింది. వెంకటాచలం ప్రాంతంలోని స్వర్ణభారతి ట్రస్టులో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్, ఉపరాష్ట్రపతి జిల్లాకు రావడంతో నగరం పూర్తిగా పోలీసు బందోబస్తు నడుమ నిలిచింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రదర్శించిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలను, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లు పున:ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలకు చెందిన శాసన సభ్యులు, మంత్రులు తమ పరిధిలో పలు సెంటర్లలో అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. క్యాంటిన్లను ప్రారంభించడమే కాకుండా ప్రజలతో కలిసి ఉదయం టిఫిన్ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. రూరల్ నియోజకవర్గంలో పలు డివిజన్లలో గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి నిలిచిపోయి ఉన్న సిసి రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీ కల్వర్టుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభిస్తున్నారు. భక్తవత్సలనగర్ ప్రాంతంలోని రైల్వే గేటు సమీపంలో యువకుడి హత్య ఆ ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తుంది. ఆ ప్రాంతంలో వీధిలైట్లు సక్రమంగా లేకపోవడంతో చీకటి పడిన తరువాత వాహనాల్లో వచ్చి ఆరుబయట మద్యం సేవించడం, అప్పుడప్పుడు మద్యం మత్తులో ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రాంతం వేదాయపాళెం పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది. హత్య చోటు చేసుకున్న ప్రాంతానికి కూతవేటు దూరంలో ప్రయివేట్ జూనియర్ కళాశాల ఉంది. ఈ నేపథ్యంలో పోలీసుల ఈ ప్రాంతంలో పర్యవేక్షణ ఎంతో అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

వీక్షణం

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S No.12/2024
కె.వాసుదేవరెడ్డి ...వాది
వర్సెస్
కె.వెంకటేష్ ...ప్రతివాదులు
To
శ్రీ కుప్పన్ వెంకటేష్, తండ్రి కుప్పన్ కృష్ణన్, 6-218, రాజా నగర్, ముత్తుకూరు గ్రామం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. పిన్‌కోడ్: 524 344.
దావా సమను
పై తెలుపబడిన కోర్టు నందు పై వాది ప్రామిసర్ నోట్ బాకీ నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. ఆ దావా మీకు నోటీసు నిమిత్తం 9.9.2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు నందు మీరు ప్రత్యక్షంగానీ, మీ తరపున న్యాయవాది ద్వారా గానీ, హాజరు కావల్సివుంది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు. ఇది పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది.
ఇట్లు
కందనూరు వెంకటకృష్ణయ్య
అడ్వకేట్,
వాది తరపున న్యాయవాది, గూడూరు.
సెల్: 9440113977